తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
22 ఫిబ్రవరి 2025
పేజీలు : 08





## కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, ఫిబ్రవరి 21 (జనం సాక్షి):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని,హుజురాబాద్ నియోజకవర్గం నుంచి మంచి మెజారిటీ ఇవ్వాలని పరకాల ఎమ్మెల్యే రెవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణ,మండల కో-ఆర్డినేటర్ల సమీక్షసమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి సత్తా చాటాలని కో-ఆర్డినేటర్లను కోరారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రుల ఇంటికి వెళ్లి ఓటరును నేరుగా కలవాలని సూచించారు.ప్రతి కార్యకర్త కష్టపడితేనే విజయం సాధిస్తామని తెలిపారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మిగతా 2లో..

# విద్యార్థులు కష్టపడి చదివితే ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చేరొచ్చు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య
- ఎన్ఐటి విద్యాసంస్థను సందర్శించిన పీఎంశ్రీ విద్యార్థులు



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 21 (జనం సాక్షి) :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినట్లయితే దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదివే అవకాశం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.శుక్రవారం వరంగల్ ఎన్ఐటిని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాఠశాల జంటీకరణ(ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్) లో భాగంగా సందర్శించారు. ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థ అయిన వరంగల్ ఎన్ఐటి లోని సాంకేతిక, సాంకేతికేతర విభాగాలు, వివిధ ప్రాజెక్టులను పీఎం శ్రీ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు సందర్శించి వాటిని గురించిన వివరాలను ఎన్ఐటి ప్రొఫెసర్లతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఐటి లోని ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 9, 10, ఇంటర్మీడియట్ విద్య అనేది జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, ఆ మూడు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువొచ్చన్నారు. ఆ మూడు సంవత్సరాల పాటు కష్టపడి చదివినట్లయితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరతారని అన్నారు. వరంగల్ ఎన్ఐటి లాంటి విద్యాసంస్థల్లో చదవాలని ఉంటే జేఈఈ మెయిన్స్ రాయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఇంజనీరింగ్ మెడిసిన్ విద్యలో అభ్యసించేందుకు జేఈఈ, నీట్ లో మెరుగైన ర్యాంకులను సాధించాలన్నారు. దేశంలో అనేక ప్రతిష్టాత్మక ప్రభుత్వ ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి విద్యాసంస్థలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి వాటిల్లో సీట్లు సాధించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ వాసంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు పట్టణాలలోని విద్యా సంస్థలకు చెందిన విద్యార్థుల మాదిరిగా వారి భావి జీవితాన్ని రూపుదిద్దుకుంటారని ఉద్దేశంతో పీఎం శ్రీ లో భాగంగా వరంగల్ ఎన్ఐటి ని మిగతా 2లో..

# రబీకి నీటి సరఫరాకు చర్యలు

- యూరియా కొరత లేకుండా చూస్తా
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, ఫిబ్రవరి 21 (జనం సాక్షి):** రబీ పంటకు అవసరమైన నీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులతో రబీలో సాగునీటి సౌకర్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ పంటకు అవసరమైన నీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంటలకు సమృద్ధిగా సమయానికి సాగు నీరు అందించేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రైతుల సాగునీటి అవసరాలను గుర్తించి తక్షణ ప్రత్యామ్నయ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎస్ఆర్ఎస్పి నుండి సరఫరా అయ్యే నీటి విడుదల వల్ల రేగొండ, చిట్యాల మండలాల రైతులకు మేలుజరుగుతుందని తెలిపారు. జిల్లాలో గత రబీ సీజన్లో 86 వేల ఎకరాలలో పంట సాగు జరిగిందని, ఈ రబీ సీజన్లో 82 వేల ఎకరాలలో సాగయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం నీరందక పంటలు ఎండిపోయిన ప్రాంతాలను, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యాన్మయ ఏర్పాట్లుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

### యూరియా కొరత రాకుండా చూడాలి

యూరియా కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులను , టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తూ స్టాకు వివరాలు పరిశీలించాలని ఆదేశించారు. వ్యాపారులు ఎరువులు నిల్వ వివరాలు నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తామని ఏదేని వ్యత్యాసం వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాకు 25 వేల టన్నుల యూరియా వచ్చిందని, అదనంగా 5 వేలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా యూరియా సరఫరా చేయాలని తెలిపారు. ఆధార్ నమోదుతో మాత్రమే యూరియా ఇవ్వాలని తెలిపారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే పిడి యాక్టు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, ఇరిగేషన్ ఈఈలు బసవ ప్రసాద్, యాదగిరి, తిరుపతి రావు, ఇరిగేషన్ ఏఈలు, వ్యవసాయ శాఖ ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రైమరీ కోపరేట్ సొసైటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ పదవులకు ఎలక్షన్

- ఎన్నికల అధికారి శైలజ

**మహదేవపూర్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** గిరిజన ప్రైమరీ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ 3 డైరెక్టర్ల పదవులకోసం ఈనెల 24 న మహదేవపూర్ మాడా గెస్ట్ హౌస్ కార్యాలయంలో ఎలక్షన్ నిర్వహించబడునని ఎన్నికల అధికారి శైలజ తమ ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 24 ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 3 డైరెక్టర్ పదవుల కోసం పోలింగ్ మాడగెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేయడం జరిగిందని గిరిజన స్త్రీ పురుష ఓటర్లందరూ హాజరై మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలింగ్ సమయంలో ఓటర్లు తమవెంట ప్రభుత్వం గుర్తించిన గుర్తింపు కార్డును ఏదైనా ఒకటి తెచ్చుకోవాలని ఎన్నికల అధికారి శైలజ తెలిపారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని జిల్లాకు చేరుకున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా కేంద్రంలోని పెన్ గంగా గెస్ట్ హౌస్ లో ఆమెకు మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం పలు అంశాలపై కొద్దిసేపు చర్చించారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చిట్యాల /మొగుళ్లపల్లి ఫిబ్రవరి 21(జనంసాక్షి)** : విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లు ,రికార్డులు, తరగతి గదులు, విద్యార్థుల ఆహార వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ,విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనమును పరిశీలించి కామన్ డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల సమస్యలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు మంచినీరు తక్కువగా వస్తుందని తెలుపగా మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. నూతన బోరు వేయుటకు ప్రతిపాదనలు పెట్టాలని ,మంజూరు ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. విద్యార్థులు 930 మంది వరకు




ఉన్నారని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కంపోస్టు, వర్షపు మురుగునీరు ఇంకుడు గుంతలు, వీధి దీపాలు, ఫ్యాన్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి వివరాలు ఆపార్ చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో భోజనం చేసి ముఖాముఖిగా మాట్లాడారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని మంచిగా చదవాలని, అప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలము .విద్యతో పాటు క్రీడలు, మానసికంగా దృఢంగా తయారు కావడానికి మెడిటేషన్ చేయాలన్నారు. ఇతరులతో పోటీ కాకుండా మీతో మీరే పోటీ పడాలన్నారు. పరీక్షలు అంటే భయం లేకుండా మానసికంగా సిద్ధం కావాలని స్పష్టం చేశారు. ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవలు అందిస్తానని షణ్ముఖ అనే విద్యార్థి చెప్పగా అతనిని అభినందించారు.విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి క్యాంపులను ఏర్పాటు చేయాలని,విద్యార్థుల ఆరోగ్యం చదువు అత్యంత ప్రాధాన్యమైన పని, పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావద్దు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని పలు సలహాలు సూచనలు చేశారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చేరొచ్చు

సందర్శించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతగానో వెచ్చిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఎన్ఐటిని సందర్శించేలా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు.అంతకుముందు వరంగల్ ఎన్ఐటీని సందర్శించి వేటిని గురించి తెలుసుకున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్, విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

అది ఓటర్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 21, (జనంసాక్షి)** : బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఆవడం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నెన్నెల ట్రాన్స్ కో ఏఈ రాజన్న తెలిపారు. ఆవడం సబ్ స్టేషన్ మెయింటనెన్స్ పనులు ఉన్నందున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆవడం సబ్ స్టేషన్ పరిధిలోని ఆవడం, గంగారాం, చిన్న వెంకటాపూర్, మెట్ పల్లి, నర్సాయి పేట, గుండ్ల సోమారం, జెండా వెంకటాపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని అన్నారు.

### ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి)** : వర్ధన్న పేట నియోజక వర్గ పరిధిలోని నూతనంగా ఎన్నికైన ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తూళ్ల రవి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియపరచిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, మూడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల మాజీ అధ్యక్షులు నీరటి ప్రశాంత్, మైనార్టీ నాయకులు యాకూబ్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పిట్టల లోకేష్, నూనె మణికంఠ, వంగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలపై టోల్ఫ్రీ నెం.18005994007



**ములుగు బ్యూరో, ఫిబ్రవరి21(జనం సాక్షి):** ములుగు జిల్లా లోని గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా18005994007 టోల్ ఫ్రీ నంబర్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది.దీనికి సంబంధించిన కాల్ సెంటర్ హైదరాబాద్ మిషన్ భగీరథ హెడ్ ఆఫీసులో ఈ టోల్ ఫ్రీ నంబర్ 24/7 పనిచేస్తుంది.ఫిర్యాదు స్వీకరించిన 24 గంటల్లో సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులున్నా ఈ నెంబర్ కు కాల్ చేయండని ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ సిహెచ్.సుభాష్ తెలిపారు.

## అవినీతి అధికారికి జిల్లా ఉన్నతాధికారుల సపోర్ట్ : ఎస్ఎఫ్ఐ

**మంగపేట ఫిబ్రవరి 21(జనంసాక్షి)** : ములుగు జిల్లా కేంద్రంలోని సైన్స్ విభాగం అధికారి జయదేవ్ తన శాఖలో (సైన్స్ విభాగం) విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం చూస్తూ ఉండడం చాలా బాధాకరమని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు జాగటి రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ విభాగంలో అవినీతి చేస్తున్నటువంటి అధికారులను అరికట్టాల్సిన ఉన్నతాధికారులే అవినీతిపరులను సమర్థిస్తూ ఇలా ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యపు వైఖరిని ప్రదర్శిస్తుంటే ఎలా అని రవితేజ మండిపడ్డారు. గత 20 రోజుల నుండి జయదేవ్ పై వస్తున్నటువంటి అవినీతి ఆరోపణలపై ఇప్పటి వరకు ఎలాంటి విచారణ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సైన్స్




విభాగం అధికారి జయదేవ్ పై సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్వామి, నరసింహారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ భాషా దినోత్సవం



**తొర్రూరు టౌన్ , ఫిబ్రవరి 21 (జనం సాక్షి)** : అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ దాట్ల పాఠశాలలో తొర్రూరు టీచర్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన విద్యార్థులకు తెలుగు ప్రాముఖ్యత ను వివరిస్తూ చింతల సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు తెలుగు కాఫీ రైటింగ్ బుక్స్ , పలకలను అందజేయడం జరిగింది .తెలుగు పదాలను విద్యార్థులకు నేర్పించడం తోపాటు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ , విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ, మాతృభాషలో బోధన జరిగినట్లయితే విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారని, మాతృభాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు మాతృభాషలోనే మాట్లాడాలని , మాతృభాష తల్లి లాంటిదని, దేశభాషలందు తెలుగు లెస్స అనే నా నుండిని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వి .సురేష్ కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్ , రామయ్య , ఉపాధ్యాయులు షేక్ పాషా, అనిత, రవీందర్ కవిత, అపర్ణ, అంగన్వాడి టీచర్ కమలమ్మ పాల్గొన్నారు

## జైపాల్ సింగ్ ముండా విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ



**మంగపేట ఫిబ్రవరి 21(జనం సాక్షి) :** ఆదివాసీల ముద్దుబిడ్డ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల అభివృద్ధి కొరకై భారత రాజ్యాంగంలో 5, 6 షెడ్యూలను భారత రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ఆదివాసీయుల గొప్ప మహనీయుడు జైపాల్ సింగ్ ముండా అని అలాంటి మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో అదృష్టమని మన్యసీమ పరిరక్షణ సమితి, డోలి దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో గల స్థలములో జైపాల్ సింగ్ ముండా విగ్రహప్రతిష్టాపన కొరకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా గొప్ప వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్, గిరిజన సంఘ ప్రజాప్రతినిధులు జబ్బ సమ్మయ్య, అయ్యోరి యానయ్య, చాద మల్లయ్య, గాది సమ్మయ్య, పూనెం ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈసంపెల్లి సురేందర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



**పర్వతగిరి ఫిబ్రవరి 21 (జనం సాక్షి) :** పర్వతగిరి మండలం లోని పలు ఫర్టిలైజర్ షాపులను పర్వతగిరి సీఐ బి రాజగోపాల్, ఎస్సై బి ప్రవీణ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ తో కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎక్స్పైరీ అయిన మందుల గురించి, ఎటువంటి అనుమతులు లేకుండా అమ్ముతున్న పెస్టిసైడ్స్ మరియు బయో కెమికల్స్ తనిఖీ చేశారు.

## బైక్ ను ఢీ కొట్టిన కారు

**ఒకరికి తీవ్ర గాయాలు**

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 21 (జనం సాక్షి) :** బైకును కారు ప్రమాదవశాత్తు ఢీ కొట్టిన సంఘటన మండలంలోని జల్లి గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... లింగగిరి గ్రామానికి చెందిన గోనె యాకన్న తన ద్విచక్ర వాహనమైన స్కూటీపై అమీనాబాద్ నుండి చెన్నారావుపేట వైపు వస్తున్నాడు. సూర్యాపేట తండా నుండి జల్లి గ్రామం వైపు అమీనాబాద్ గ్రామానికి చెందిన చిప్ప రాజు కారులో వస్తున్నాడు. జల్లి గ్రామ మూలమలుపులో ఒక్కసారిగా కారు బైకును ఢీ కొంది. ఈ ప్రమాదంలో గోనె యాకన్నకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహాయంతో పోలీస్ కానిస్టేబుల్ క్రాంతికుమార్ అతన్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో నర్సంపేటకు తరలించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

- విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి





**సారంగాపూర్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేంధర్ రెడ్డిని గెలిపించాలని తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రంలో మార్పు రావాలని కోరుకోవడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఫ్రెండ్లి ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించడంతో పాటు 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. టీచర్లకు ప్రమోషన్లు కల్పించడంతోపాటు మెగా డీఎస్సీ నిర్వహించి పదివేల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు ప్రతి నెల 20 వరకు జీతాలు వచ్చేదని, తమ ప్రభుత్వం వచ్చాక మొదటి వారంలోనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు, నిర్మల్ ,సారంగాపూర్ ఏఎంసీ చైర్మన్ సోమ భీంరెడ్డి, అబ్దుల్ హాది,మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య ,మాజీ జెడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,రాజమొహమ్మద్ అయిర నారాయణ రెడ్డి , మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ ,చించోలి శ్రీనివాస్ రెడ్డి ,నరేష్ ,సురేందర్ ,ముక్త్యార్,ముత్యం రెడ్డి,దశరథ్ రాజేశ్వర్ ,బోజ గౌడ్ ,పాల్గొన్నారు.

# మాతృభాష ఔన్నత్యాన్ని భావితరాలకు అందించాలి

**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి21,(జనంసాక్షి) :**మాతృభాష ఔన్నత్యాన్ని భావితరాలకు అందించాలని గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య అన్నారు. శుక్రవారం బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాతృభాషలో ఉన్న గొప్పతనాన్ని వివిధ ఆచార వ్యవహారాలను, సంస్కృతిని కాపాడుకుంటూనే వాటినీ రాబోయే తరాలకు అందించవలసినటువంటి బాధ్యత భాషపై ఉంటుందని. భాష లేకుంటే భావం లేదని ఆ భావాల వల్లనే ఒకరి అభిప్రాయాలను అర్థం చేసుకుని వారి ఆలోచనలు తెలుసుకుంటున్నామని అన్నారు.. మాతృభాషలో ఉన్న విలువలను తెలుసుకోవాలి ప్రపంచంలో ఉన్న మాతృభాష యొక్క గొప్పదనాన్ని ఆ మాతృభాషలో ఉన్న విలువలను సాంప్రదాయాన్ని ఆచార వ్యవహారాలను అంతరించిపోకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు మాతృభాషను ప్రేమించాలి



అమ్మను అమ్మ భాషను గౌరవించాలని, వాటిలో ఉన్న విలువల్ని ఇతర సాహిత్యంలోకి తీసుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైన కవుల పైన రచయితలపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్ భాషా, అధ్యాపకులు యు రవికుమార్ ,ఆరె రాజు, జాస్రలు ఇతర అధ్యాపకు లూ గుంత సుధాకర్ డా. ఓం ప్రకాష్ డా సంతోష్ కుమార్ డా నహీదా డా కల్పన సురేందర్ దివ్య రాజయ్య , కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్స్‌లో ఈనెల 26 నిర్వహించనున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఈ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను వరంగల్‌లోని గ్రాండ్ గాయత్రి హోటల్‌లో ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఎన్ఐటీ ప్రొఫెసర్ పాండు రంగారావు, ప్రముఖ జర్నలిస్టు పల్లె రాములుతో కలిసి శుక్రవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ. మన గత వైభవం తెలిసినప్పుడే మన భవిష్యత్ గమ్యాన్ని చేరుకోగలమని, కాబట్టి, ఓరుగల్లు గడ్డ మీద పుట్టిన ప్రతీ పౌరుడు మన ప్రాంత విశిష్ఠత, ఔన్నత్యం తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ప్రతీ ఏడు మన ఓరుగల్లు వైభవాన్ని, ఆధ్యాత్మిక సాంస్కృతిక కళా వైభవాన్ని చాటుతూ ఎంతో వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు. వివిధ రంగాల్లో ప్రతిభను కనపర్చిన, సేవలందించిన ప్రతిభావంతులకు, మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ ఔన్నత్యాన్ని చాటుతున్న వారికి ప్రతీ ఏడు లాగే ఈ ఏడాది కూడా కాకతీయ పురస్కారం ప్రధానం చేసి, సత్కరించుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొంటున్నారని రాకేష్ రెడ్డి తెలిపారు.

# దాతల కోరిక మేరకు అన్నదానం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 21, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద శుక్రవారం దాతల కోరిక మేరకు అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, దాతల కోరిక మేరకు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 315 వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం జునుగు లక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు,




సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, హనుమండ్ల సాయి, చెందుపట్ల లింగమూర్థి, యండి యుసుఫ్, పాల్గొన్నారు.

# బైక్‌తో చెట్టును డికొట్టి వ్యక్తి మృతి

**సారంగాపూర్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :**నిర్మల్ నిండి ధని గ్రామానికి వస్తున్న క్రమంలో చెట్టుని ఢీకొట్టిన సంఘటనలో ఒకరి మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన సారంగాపూర్ మండలంలోని చించొలి (బి) గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధని గ్రామానికి చెందిన కొప్పుల సాయన్న, అయిటి మహేందర్ ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళ్తున్నారు. బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టడంతో సాయన్న మృతిచెందగా.. మహేందర్ తీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలానికి పోలీసులు చేరుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.



# ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

- టఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజవీరు
- పోస్ట్ కార్డుల ద్వారా లేఖలను పంపిన ఉద్యమకారులు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 21(జనంసాక్షి):** ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని టఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజవీరు అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు టఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 250 గజాల ఇంటి స్థలం, నెలకి రూ. 25 వేల పెన్షన్ అందించాలని కోరుతూ అసెంబ్లీలో వెంటనే తీర్మానం చేయాలని పోస్ట్ కార్డ్‌ల ద్వారా లేఖలను రాసి పంపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు సింగారపు సునీల్ కుమార్, మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి, ఉపాధ్యక్షులు ఊడుగుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి మెడిద లక్ష్మణ్, సహాయ కార్యదర్శి శీలం రాజు, నూకల ముత్తయ్య, పరకాల కొమురయ్య, బుర్గు సూరయ్య, కాటి రాంబాబు, పాలకుర్తి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతి

**మల్హర్, ఫిబ్రవరి 21(జనంసాక్షి):**భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల పరదిలోని నాచారం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో నాచారం గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి. పూర్తి వివరాలలోకి వెళ్తే నాచారం గ్రామానికి చెందిన ఉప్పల చంద్రేష్-జయ దంపతుల కుమారులైన రాజ్ కుమార్, (25) శంకర్ (22) సంవత్సరాలు హన్మకొండ నుంచి కంఠఆత్మకూరు వెళ్లే క్రమంలో అర్ధ రాత్రి గుర్తు తెలియని వాహనం డికొట్టడంతో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందారు.



# విద్యార్థులు చదవులో రాణించాలి

**నెరడిగొండ ఫిబ్రవరి21(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గురువులు కృషి చేయాలని కంటికె నవీన్, తీన్మార్ మల్లన్న టీం మండల కన్వీనర్ జూల సంతోష్‌లు అన్నారు. గురువారం రోజున మండలంలోని తర్నం కె గ్రామంలో ప్రధానోపాధ్యాయులు మాయ ఉపాద్యాయులు సృష్టి విద్య కమిటీ చైర్మన్ స్రవంతి మాజీ విద్య కమిటీ చైర్మన్ సుధాకర్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెల్టు టైలు కాంటికే నవీన్ తీన్మార్ మల్లన్న టీం మండల కన్వీనర్ జూల సంతోష్ గ్రామస్తులు శంకర్ నగేష్ స్కూల్ వర్కర్ సుజాతలు కలిసి సొంత డబ్బులతో టై బెల్టులు అందించారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చు

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రేయిన్ మార్కెట్ వరంగల్‌లో డాక్టర్ బరుపాటి గోపి, కోడి మాల శ్రీనివాస్ లైబ్రేరియన్, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి పర్సనాలిటీ డెవలప్మెంట్ కెరియర్ గైడెన్స్‌పై కౌన్సిలింగ్ మోటివేషన్ తరగతులను నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో శ్రమిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. 10వ తరగతిలో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జి సృజనా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు గ్రేయిన్ మార్కెట్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం కూడా పిల్లలు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మెలకువలు తెలియజేయడం జరిగింది.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్



**పర్వతగిరి, ఫిబ్రవరి 21: (జనంసాక్షి) :**పర్వతగిరి మండలంలో స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులు చురుగ్గా పాల్గొనాలి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేక రుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ పదేళ్ల తర్వాత వచ్చిన పేదల ప్రభుత్వం పది కాలాలపాటు మనుగడ సాధించాలంటే ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయా లి. మీ గ్రామంలో మీరే మంత్రి, ఎమ్మెల్యే, కదా నాయకుడిగా భావిం చి మూడు రంగుల జెండాను ముందుకు తీసుకువెళ్లాలి. అధికారంలో లేని పదేళ్లలో మనం పడిన ఇబ్బందులు గుర్తు చేసుకుంటూ చేతికి అంది వచ్చిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులకు చేర్చేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి .రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తిరుగులేని ఆదిపత్యాన్ని కనబరచాలి. మొదటి ఏడాదిలోనే ఎవరి ఊహకందని పథకాలు ప్రతిగడపకు చేర్చాం. అవి నీతి, అక్రమం అనే మాట తలెత్తకుండా ప్రభుత్వం ముందుకు పోతుం ది. ప్రజా ప్రభుత్వం పనితీరుతో ప్రతిపక్షాల ఆర్తనాదాలు ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదు. వారి ఆశలు ఆవిరి ఆవిరి అయిపో యాయి.పార్టీ గెలుపులో యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలక మని రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేప ట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, మూడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల మాజీ అధ్యక్షులు నీర టి ప్రశాంత్, మైనార్టీ నాయకులు యాకూబ్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పిట్టల లోకేష్, నూనె మణికంఠ, వంగ సాయి తదితరులు పాల్గొన్నారు..

# మాతృభాష మన విజయానికి పునాది

- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్
- తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 21, (జనంసాక్షి) :** ఎవరు ఎంతటి ఎత్తులకు ఎది గినా అందుకు ప్రాథమిక విద్యాభ్యాసం నుంచి ఉపయోగపడిన మాతృ భాష పునాదిరాయిలా నిలుస్తుంది అనడంలో సందేహం లేదని బెల్లం పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నా రు. కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు తమటం రేణుబాబు గౌడ్ డాక్టర్, అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో శు క్రవారం "అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని" నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాషా ఔన్నత్యం గురించి వక్తలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

**పోటీకి తగ్గట్లుగా అభ్యసించాలి**

విద్యార్థులు మాతృభాషలో విద్యను అభ్యసిస్తూనే ప్రపంచ పోటీ వాతా వరణానికి అనుగుణంగా ఇతర భాషలను, విజ్ఞానాన్ని కూడా అభ్యసిం చాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కళాశాలకు ప్రతిరోజు హాజరవుతూ బాగా చదువుకోవాలని సూచించారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఇంత చక్కగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తమటం రేణుబాబు గౌడ్, డాక్టర్ కంబాల మురళీకృష్ణను అభినందిం చారు. ఎన్నో పోరాటాల ఫలితంగా మాతృభాషకు ప్రస్తుతం చక్కని ప్రాధాన్యం లభిస్తుందని వక్తలు గుర్తు చేశారు. అలా సాధించుకున్న మాతృభాష ఆవశ్యకతను మనం గౌరవించుకోవాల్సిన అవసరాన్ని వివ రించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, తెలు గు విభాగ అధ్యక్షులు తమటం రేణుబాబు గౌడ్, అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింలను టార్గెట్ చేయడం బండి సంజయ్‌కు తగదు

- ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్



**మహబూబాబాద్‌బ్యూరో,(జనంసాక్షి** మహబూబాబాద్‌లోని ఈద్గా బజార్లో జరిగిన సమావేశంలో ముస్లిం జేఏ సీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మ ద్ ఖాన్ మాట్లాడుతూ ఈ మధ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన కులగణన సర్వేలో పదిన్నర శాతం ముస్లిం బీసీలు ఉన్నట్టు రిపోర్టులు వచ్చాయనీ, అప్పటి నుండి ముస్లిం లను టార్గెట్ చేస్తూ వస్తున్న బండి సంజయ్ బీసీల నుండి ముస్లింలను తొలగించాలంటూ లేని పక్షంలో పార్లమెంటులో బీసీ బిల్లు పాస్ కాద ంటూ అబద్ధాలాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడనీ అన్నారు . ముస్లిం- బీసీల మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తున్నాడన్నారు. 50 శాతం రిజర్వేషన్లు దాటకూడ దని నిబంధనలు ఉన్నప్పుడు కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కేంద్రం ఏ విధంగా అనుమతిస్తుంది ?ఇవ్వదు అని, అలా ఇవ్వని పక్షంలో ఆ నేపం ముస్లింలపై నెట్టి తాను రాజకీయ లాభం పొందాలని ప్రతి రోజు ముస్లింలపై తప్పుడు ప్రచారం చేస్తున బండి సంజయ్ ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవా లన్నారు. ముస్లింల జీవితాలు ఎస్సీ, ఎస్టీల కంటే అధమస్థాయిలో ఉ న్నాయని గతంలో సంచార్ కమిటీ లాంటి చాలా కమిటీలు నివేదికలు ఇచ్చిదన్నారు. ఇప్పటికీ ముస్లిం జీవితాలలో ఎలాంటి మార్పులు లేవనీ, అయిన ప్పటికీ ప్రతిరోజు బీసీల హక్కులను ముస్లింలు లాక్కుం టున్నారంటూ బండి సంజయ్ స్టేట్మెంట్ ఇవ్వడం మానుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో సలీం పాషా,అజీజ్, ఫిరోజ్ ఖాన్, బాబూ లాల్, సఫర్, మహ్మద్ అంతర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ ఎస్పీలకు ఆహ్వానం





**గణపురం, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ కు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ను క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, భూపాలపల్లి చిట్యాల సీఐ లు దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, దగ్గు మల్లేష్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలతో సత్కరించి ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# గురుకుల పాఠశాలల కోసం ప్రవేశ పరీక్ష

- జిల్లా సమన్వయ అధికారి గోల్కొండ బిక్షపతి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**ఫిబ్రవరి 23 ఆదివారం నాడు ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు 5 తరగతి ప్రవేశ పరీక్ష, 6,7,8,9 తరగతులకు మిగిలి ఉన్న సీట్లకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుందని భూపా లపల్లి జిల్లా సమన్వయ అధికారి గోల్కొండ బిక్షపతి ప్రకటనలో తెలియజేశారు. జిల్లావ్యా ప్తంగా 2360 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాబోతున్నారు. జిల్లావ్యాప్తంగా 6 ఎగ్జామ్స్ సెంటర్స్‌లో ఏర్పాట్లు చేయడం జరిగింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్ కార్డ్, రైటింగ్ ప్యాడ్, బ్లూ (ఆర్) బ్లాక్ పెన్, వాటర్ బాటిల్, తప్పకుండా తీసుకురావాలని సూచించారు.

# పులి దాడిలో గేదె మృతి





**చెన్నూర్, ఫిబ్రవరి ,21 (జనంసాక్షి) :**భీమవరం మండలంలోని దాంపూర్ గ్రామంలో మేకల బాబు మామిడి తోటలో గేదెను కట్టివేయగా పులి దాడి చేసి చంపి వేయడం జరిగింది. దీంతో గ్రామంలో భయాందోళన నెలకొన్న నేపథ్యంలో అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ మంచిర్యాల రత్నాకర్ రావు భీమారం అటవీ శాఖధికారి సుధాకర్ పరిశీలించి పులి పాద ముద్రలను కనుగొని చుట్టు ప్రక్క గ్రామాలైన రెడ్డిపల్లి పలు గ్రామాలలో అధికారులు గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడవిలోనికి ఎవరు వెళ్లకూడదని ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ అధికారి రాజేశ్వరి ,వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



**భూపాలపల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా సమైక్య సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ మహిళల నూ ఉద్దేశించి ఇందిరా మహిళ శక్తిలో భాగంగా మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యమని మహిళా సంఘాలు, మహిళా సభ్యులు అందరూ రుణాలు తీసుకొని తద్వారా మహిళలందరూ ఆదా యం పెంచుకొని వారి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్‌డిఓ నరేష్ , అడిషనల్ డిఆర్‌డిఓ గోవిందరావు , డిపిఎంలూ రవి, నారాయణ , సారయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షులు సభ్యులు అకౌంటెంట్లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**రాయపర్తి,ఫిబ్రవరి 21(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ అన్నారు.రాయపర్తి మండల కేంద్రంలో ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారము,జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ సూచనల మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ అధ్యక్షతన మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏర్పరచిన మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రతి ఉద్యమకారుడుని గుర్తించి ప్రతి ఒక్కరికి 250 చదరపు గజముల స్థలము,జారండ్ తరహాలో రూపాయలు 25,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఉద్యమకారుడి కుటుంబానికి రూపాయలు 10 లక్షలు సబ్సిడీ రుణంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకుల నుండి ఇప్పించాలని కోరారు.ప్రతి ఉద్యమకారుడిని గుర్తించడానికి ఐడీ కార్డు మాదిరిగా ప్రభుత్వము వారు గుర్తింపు కార్డును ఇవ్వాలని,దాని ద్వారా రైలు,బస్సులలో ఉచితముగా ప్రయాణించుటకు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు మందాటి సుదర్శన రెడ్డి,సుదగాని వెంకటేశ్వర్లు,ఎండి నయీమ్,నాగండ్ల భాస్కర్,ఊడుగుల వెంకన్న, మంద యాకూబ్ రెడ్డి,మునావత్ సేవిలాల్,మునావతి లక్ష్మణ్,తేజావత్ సంతోష్,రావు రాజిరెడ్డి,చిలుముల్ల యాకయ్య,మాలోతు దేవేందర్, ముత్యం రవి,తాళ్ల పెల్లి స్వామి,పరమేశ్వర్,బోడ పట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంతాజీకి ఆరెల ఘన సన్మానం



**నడికూడ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు ఆధ్వర్యంలో ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నాయకుడు సుకినె సంతాజీని తెలంగాణ రైతు రక్షణ సమితి(టీఆర్ఆర్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆరె కులస్తుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ అధికార పార్టీ నేతగా సంతాజి రైతుల పక్షాన సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్‌లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ.కోట్ల విలువైన భూమిని కాపాడారని చెప్పారు. సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, రవీందర్ హింగే, సంఘం మండల అధ్యక్షుడు కుడుతాడి రాజు, రైతు సంఘం నాయకుడు కోదాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడి వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **58 మంది యువకులతో రక్తదానం శిబిరం**




**లింగాల గణపురం , ఫిబ్రవరి 21, (జనంసాక్షి) :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటీసీ గుడి వంశీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు గుడి వంశీధర్ రెడ్డి జన్మదినం పురస్కరించు కొని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, మండలంలోని పార్టీ శ్రేణులు, యువకులు మొత్తంగా 58 మంది రక్త దానం చేశారుజన్మదినంసందర్భంగా కేక్ కట్ చేసి గుడి వంశీధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పండ్లను పంపిణీ జేశారు.ఈసందర్భంగా గుడి వంశీధర్ రెడ్డి నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే నాయకు డని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడికల్ ఆలయ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి,పార్టీ సీనియర్ నాయ కులు బొల్ల పల్లి నాగేందర్ , ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడ లోక్కుట్ల ప్రవీణ్ , పిఏసిఎస్ వైస్ చైర్మన్ చౌదరిపల్లి విజయభా స్కర్ , మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్ , మాజీ సర్పం చ్ దూసరి గణపతి , మాజీ ఎంపీటీసీలు గవ్వల మల్లే శం , ఉప్పల మధు , తాటిపాముల రమేష్, దామెర నాగరాజు , మాజీ ఏఎంసీ డైరెక్టర్ బుసిగంపల ఆంజనేయులు, చిటికుల వెంకటేష్ ,బత్తిని అశోక్ కుమార్ గౌడ్, కోతి రాములు గౌడ్ , గైని ప్రవీణ్ ,సాయి రెడ్డి మల్లారెడ్డి,గాడి పెల్లి శ్రీనివాస్, మోటే వీరస్వామి, వేముల కృష్ణారెడ్డి,దూసరి సోమన్నరసయ్య, కొత్తకొండ గోవర్ధన్,గండ శీను,రాగం నారాయణ,యువ నాయకు లు దేవరాయ రాజు, దామర ప్రభాకర్ , గండి సుఖేష్ , దామర నవీన్ , మహమ్మద్ అస్లాం తదితరులు పాల్గొ న్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

- **ఆదర్శమూర్తి సంత్ సేవాలాల్,మాజీ ఎంపీ సీతారాం నాయక్**



**కొత్తగూడ ఫిబ్రవరి 21(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు స్థానిక మాజీ ఎంపీ సీతారాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సాంప్రదాయ దుస్తుల్లో ఉన్న బంజారా మహిళలు ముందుగా మండల కేంద్రానికి చేరుకున్న సీతారాం నాయక్‌కు దుటిన తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. యువతీ, యువకులు, మహిళలు బంజారా సాంప్రదాయ నృత్యం చేస్తూ ర్యాలీగా ఉత్సవ ప్రాంగణం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించినట్లు చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని.. తద్వారా శ్రీసంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు.ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు.గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా గిరిజన సంఘం నాయకులు, నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌ను గెలిపించుకుందాం

- **పూల రవీందర్‌కు బీసీ సంఘాల మద్దతు**



**నర్సంపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌ను అధిక మెజారిటీతో గెలిపించి బీసీల సత్తా ఏంటో చాటుదామని మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పూటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట మున్నూరు కాపు సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులతో కలిసి మున్నూరు కాపు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు దామెర శెట్టి ఉత్తరయ్య. నర్సంపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్, అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీసీలను గెలిపించి బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడాలని అగ్రవర్ణ కులాల ఆధిపత్యాన్ని అణచివేయాలన్నారు. అఖిల భారత హిందూ బీ సి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ మాట్లాడుతూ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదంతో చైతన్యవంతులై రాజ్యాధికారం కోసం ముందుకు సాగాలన్నారు. పూల రవీందర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో హిందూ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్, పట్టణ కోఆర్డినేటర్ నూకల కృష్ణ మూర్తి. రూరల్ కోఆర్డినేటర్ కడారి కుమార్ స్వామి. గుండం కుమార్ స్వామి. గుండం శ్రీను వాసు. సౌధ సత్యనారాయణ. నాడెం సాంబయ్య.. కొలిశెట్టి పూర్ణచందర్రావు . బండి రమేష్. శీలం రమేష్ .తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికల్లో పులి సరోత్తంరెడ్డి విజయం ఖాయం

- **బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్**



**కొత్తగూడ, ఫిబ్రవరి 21(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల భారతీయ జనతా పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు యాదగిరి మురళి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర నాయకులు అజ్మీరా సీతారాం నాయక్ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఆపస్ బలపరిచిన పులి సరోత్తంరెడ్డి విజయం ఖాయం అని అన్నారు. ఈరోజు ఉపాధ్యాయులు వారి యొక్క సమస్యలపై పోరాడే వ్యక్తి పులి సరోత్తాంరెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రా చారి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జవహర్ నాయక్, జినుకల కృష్ణారావు, గూగులోతూ స్వరూప, మండల ప్రధాన కార్యదర్శిలు తొటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, కొట్టే శ్రీను, జాడి అశోక్, గుగులోత్ స్వామి నాయక్, మామిడి యాకయ్యా, పేనుక రామన్న, ఇద్దం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# టాక్స్ మోటార్ క్యాబ్ సబ్సిడీ కొనసాగించాలి



**రాయపర్తి,ఫిబ్రవరి 21(జనంసాక్షి):** టాక్స్,మోటార్ క్యాబ్ సబ్సిడీ కొనసాగించాలని శుక్రవారం వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణికి ప్రజా సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గబ్బెట బాబురావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ ద్వారా అమలవుతున్న టీ-ప్రైడ్ పథకం వలన ఎస్సీ,ఎస్టీ,వికలాంగులు టాక్స్, మోటార్ క్యాబ్ సబ్సిడీలను పరిశ్రమ శాఖ డైరెక్టర్ రద్దు చేయాలని ఇటీవల జీవోని జారీ చేయడం సరికాదని,ఆ జీ.వో తాము వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు.టీ ప్రైడ్ పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ వికలాంగులు,అభివృద్ధికి ఇప్పుడిప్పుడే నోచుకుంటుంటే ప్రభుత్వం జీవోలు జారీ చేసి వారి అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం ఆపుకోవాలని కోరారు.వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,స్పందించి దళిత గిరిజన వికలాంగుల ప్రజల అభివృద్ధి కొరకు జీవోను రద్దు చేసే విధంగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మారుపట్ల అంజయ్య,దళిత రత్న అడ్డూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ముల్కనూరు మహిళా డైరీని సందర్శించిన గురుకుల విద్యార్థులు



**రాయపర్తి,ఫిబ్రవరి 21(జనంసాక్షి):**రాయపర్తి తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ విసిట్‌లో భాగంగా పిఎమ్ఎస్ఎచ్ఆర్ఐ పథకంలో ముల్కనూర్ మహిళా డైరీ కో ఆపరేటివ్ సొసైటీని శుక్రవారం సందర్శించారు.సహకార బ్యాంకులో జరిగే వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం విద్యార్థులు ముల్కనూర్ డైరీ ఫారంలోని వివిధ రకాల యంత్రాలను పరిశీలించి, ఆధునిక పద్ధతులలో పాల సేకరణ,పాల ప్యాకెట్ తయారీ విధానం,సరఫరా గురించి అధికారులు వివరించడం జరిగింది.ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకు వెళ్లడం ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు,కొత్త విషయాలను నేర్చుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరిత,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు



**చిట్యాల, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** మండలంలోని జుకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని జుక్కల్ పాంశాలలో మాతృభాష ఉపాధ్యాయుడు డాక్టర్ మహమ్మద్ రఫీ పర్యవేక్షణలో అమ్మ భాష గొప్పదనాన్ని తెలిపేలా ,మనతెలంగాణ భాష సంస్కృతి,సంప్రదాయాలు, సామాజిక బాధ్యతలు తెలియజేసేలా విద్యార్థుల చే ప్రదర్శనలు, నిర్వహించారు .జాతీయ విద్యా విధానం 2005 ప్రకారం పాఠశాలలో నేర్చుకున్నది నిత్యజీవితంలో ఉపయోగించడం, అభ్యసనం ఆనందదాయకంగా ఉండడానికి వివిధ పోటీల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను మేల్కొల్పారు. దానిలో భాగంగా మేడారం జాతర, మన తెలుగు వారు సంవత్సరాంతం జరుపుకునే ముఖ్య పండుగలు వాటి వెనుక నేపథ్యాలు బతుకమ్మ, విజయదశమి ఉగాది, బోనాలు, వినాయక చవితి, దీపావళి,హెూలీ, సంక్రాంతి రైతులు జరుపుకునే కొత్త పంట పండుగ, పక్షులను చెరువులను కాపాడుకుందాం, గ్రామీణ వినోదాలు క్రీడా వినోదాలు వేడుకలు, జానపద కళలు గొల్ల సుద్దులు ,ఇల్లు ఆనందాల హరివిల్లు అంటే అనేక విద్యార్థుల వేషధారణ చే ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఏక పాత్ర అభినయం పద్యాలు,కవితలు, నాటికలు, పాటలు, నృత్యాలు, పొడుపు కథలు ఉపన్యాసాలు వంటి అనేక పోటీలు నిర్వహించారు . ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖధికారి కొడెపాక రఘుపతి,చల్లగరిగ ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రెడ్డి హాజరై విద్యార్థుల ప్రదర్శనను తిలకించి మాతృభాష వైభవాన్ని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు ప్రదర్శించిన తీరు చూచి హర్షం వ్యక్తం చేసి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతు లు ప్రదానం చేశారు .ఈ కార్యక్రమములో ఉపాధ్యాయ బృందం రాధిక రాణి, మమత, ఉమాదేవి,రంజిత్ కుమార్, రూపా, రవీందర్, శ్రీనివాస్,యోగానంద చారి పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

◆ **షేర్ ఎన్జీవో మొబిలైజర్ జన్ను ప్రభాకర్**




**రాయపర్తి, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని షేర్ ఎన్జీవో మొబిలైజర్ జన్ను ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తిలో షేర్ ఎన్జీవో జస్ట్ రైడ్ ఫర్ చిల్డ్రన్స్ పోజిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీలో సూర్య గ్రామైక్య, శివసాయి గ్రామైక్య సంఘం మహిళలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికలకు వివాహం చేసినట్లయితే లక్ష రూపాయల జరిమానాతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు.బాలికలు సోషల్ మీడియా పరంగా చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని,మానవ అక్రమ రవాణాకు గురికావోద్దని అన్నారు.మైనర్ బాలికలను వేధించిన అసభ్యంగా ప్రవర్తించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 100 సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎసీసీ పావని,సి ఎ యాకయ్య,సంఘం అధ్యక్షురాలు స్రవంతి,ఐత పూలమ్మ,సంఘం సభ్యులు చెడుపాక సారమ్మ,గారే మాధవి,గారే పద్మ,మాచర్ల సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

◆ **భూపాలపల్లి ఎంఎల్ఏ సత్యనారాయణ**





**బోథ్ ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పుట్కూరి నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పట్టభద్రులు ఆత్మీయ సమ్మేళనం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అధికారంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అని పట్టబద్ధుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేస్తారని అన్నారు. పట్టభద్రుల సమస్యలపై ఆయనకు అవగాహన ఉందన్నారు. తప్పకుండా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి చెందుతుందని పేదలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆరిపోయే దీపమని పార్టీ మనుగడ లేకుండా పోయిందని అందుకే ఎమ్మెల్సీ బరిలో నిలువకుండా బిజెపికి మద్దతు తెలుపుతుందని మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. పట్టభద్రులకు ఏ సహాయం కావాలన్నా నరేందర్ రెడ్డి అండగా ఉంటారని అన్ని విధాల మీ సమస్యలకు ముందుండి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజ రెడ్డి మార్కెట్ చైర్మన్లు గంగయ్య సత్యవతి కోటేశ్వర్, మాజీ జెడ్పిటిసిలు గణేష్ రెడ్డి,నర్సయ్య, బాబన్న రాజేశ్వర్ గొర్ల రాజు మహేందర్ భోజన్న పోతన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** గట్లనరసింగాపూర్ గ్రామానికి చెందిన.ఏడు మేకల సంపత్ వ్యవసాయ బావిలో పూడిక తీస్తూండగా, క్రేన్ కుప్ప కూలింది.దీంతో క్రేన్ నడుపుతున్న గండికోట ఎల్లయ్య(70)నిన్న అక్కడికక్కడే బావిలో పడి మృతి చెందాడు.ఈ ఘటన భీమదేవరపల్లి మండలం గట్లనర్సం గాపూర్ గ్రామంలో గురువారం జరిగింది.ములకనూర్ ఎస్ఐ నద్రు సాయిబాబు కథనం ప్రకారం నిన్నటి సంఘటనలో అదే గ్రామానికి చెందిన.వేల్పుల వెంకటయ్య కు క్రేన్ తగిలి తలకు శరీర భాగాలకు తీవ్ర గాయాలుయ్యాయి.వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో నిన్నటి నుంచి చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జల్లి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల జల్లిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాశాఖ అధికారి బి సరళ అధ్యక్షతన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు కవితలు, పాటలు, నాటికలు, నృత్యాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. మాతృభాషలో మాట్లాడడం రాయడం అనేది విద్యార్థులు చిన్నప్పటినుండే అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల అనర్ధాలపై అవగాహన



**బోథ్, ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**బాల్య వివాహాలపై విద్యార్థులకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో 9,10 వ తరగతి విద్యార్థులకు బాల్య వివాహాలులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన లోపం వలన అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.విద్యార్థులు చైల్డ్ హెల్ప్ లైన్ కోసం 1098 సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిసిపియు రవికాంత్, అశ్విని,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇన్చార్జిగా మందుగుల హరిప్రసాద్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 21, (జనంసాక్షి) :**తెలంగాణ జన సమితి బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా బెల్లంపల్లికి చెందిన మందుగుల హరిప్రసాదను నియమించినట్లు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రేటరీ బి బాబన్న, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎన్ రాంచెంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్ ఓక ప్రకటనలో తెలిపారు. రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న వ్యక్తిగా, వ్యాపారవేత్తగా ఎదిగిన హరిప్రసాద్ కరోనా కష్టకాలంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా మారుమూల పల్లెల్లో పేదలకు బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారని, నిరుపేదలకు సేవ చేసే గుణం ఉన్న హరిప్రసాద్ను నాయకులు అభినందించారు. అనంతరం వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల దీవెనలు పొందుతానని, పార్టీ అభ్యున్నతికి తన వంతు పూర్తి కృషి చేస్తానని తనపై నమ్మకంతో తనను బెల్లంపల్లి నియోజక వర్గం ఇన్చార్జిగా నియమించినందుకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాలలో పట్టుభద్రుల ఓట్ల కోసం ఇంటింటా ప్రచారం

◆ **మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్**



**భీమదేవరపల్లి,(జనంసాక్షి) :** అదిలాబాద్,నిజామాబాద్, కరీంనగర్,మెదక్,ఉమ్మడి జిల్లాలో నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలో ఉండడంతో నరేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర రవాణ బీసీ,సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్,ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండలం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల అనిల్ అధ్వర్యంలో శుక్రవారం భీమదేవరపల్లి మండలంలోని కొత్త కొండ, ముస్తఫాపూర్,వీరభద్రనగర్,గొల్లపల్లి,ములకనూరు,గ్రామాలలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి కలుస్తూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పట్టభద్రులకు వివరించి. జిల్లాలో నిరుద్యోగ ప్రతినిధిగా నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు.మీ ప్రతినిధిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ మీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మీ మ్నెదటి ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఒక ఓటు ఈనెల 27 గురువారం రోజున పట్టభద్రులు అందరు తప్పకుండా, మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పోగుల శ్రీకాంత్, మండల కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు చిట్కురి అనిల్, మండల కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు తాళ్ల అరవింద్, కాంగ్రెస్ యువజన నాయకులు వల్లెపు మహేందర్,నితిన్,ప్రశాంత్, క్రాంతి, బోల్లంపల్లి రాజు,బోల్లంపల్లి రంజిత్,శిహివరాత్రి కృష్ణ,జోడుముంతల వేణు,కంచరి ప్రవీణ్,బోల్లి అఖిల్,ముహమ్మద్ తాహెర్,పాల్గొన్నారు.

# మల్లన్న గండి ద్వారా సాగునీరు అందించాలి

◆ ఫతేపూర్ కృష్ణాజిగుడేం రైతుల వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 21 , (జనంసాక్షి) :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో గల మల్లన్న గండి రిజర్వాయర్ ఎడమ కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని గార్లగడ్డ తండా, ఫతేపూర్, కృష్ణాజి గూడెం గ్రామాల రైతులు కోరుతు న్నారు. శుక్రవారం రోజున ఆయా గ్రామాల రైతులు మల్లన్న గండి రిజర్వాయర్ దగ్గరికి వెళ్లి సాగునీరు విడుదలచేయాలని ఆందోళన చేపట్టారు. పోలీసులు వచ్చి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, రైతు బానోత్ రూప్లా నాయక్ మాట్లాడుతూ గత పది రోజులుగా మల్లన్న గండి రిజ ర్వాయర్ ఎడమ కాలువ ద్వారా సాగు నీరు విడుదలచేయకపోవడంతో వరిపొలాలు,మొక్కజొన్న, మొదలగు పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించాలనిఎమ్మెల్యే కడియం శ్రీహరి గతంలో అనేక సార్లు అధికారులను ఆదేశించినప్పటికీ అధికారులు సాగునీరు విడుదల చేయడం లేదన్నారు. సాగునీరు విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఫోన్లో సంప్రదించగా సాగునీరువిడుదల చేయడం కుదరదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించి మోదీకి కానుక ఇవ్వాలి



**తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు కోరుతూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది.జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పులి సరోత్తం రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో మోసపూరితంగా అమలు కానీ హామీలను ఇచ్చి రేవంత్ సర్కారు ఉపాధ్యాయ వర్గాలకు కూడా డీఎలు, పీఆర్సీ,జీవోల పేరుతో హామీలను గుప్పించి అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు.నిరుద్యోగులకు 4000/నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు ఇంత వరకూ ఆ హామీ గురించి ఆలోచన కూడా చేయడం లేదని మరోవైపు 317జీవో కారణంగా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటే బండి సంజయ్ గారు బీజేపీ పార్టీ అండగా ఉండి పోరాటం చేసి జైలు జీవితాన్ని కూడా గడిపి ఉపాధ్యాయ వర్గాలకు మద్దతుగా ఉన్నారని, ప్రధాని నరేంద్ర మోడీ బడ్జెట్లో 12 లక్షల వరకూ ఇన్ కం టాక్స్ రద్దు చేసి వేతన జీవులకు ఊరట కలిగించారని ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలికి పంపి మోదీకి కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గుండె విజయ రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, జనగామ,మానుకోట జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్,వల్లభు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు ఎస్ .శివరాజ్ యాదవ్, ,చీకటి మహేష్, కొలుపుల శంకర్, పల్లె కుమార్,రచ్చ కుమార్, సాయిని రూన్సీ, భాగాల నవీన్,వివిధ మండలాల పైండ్ల రాజేష్,గట్టు రాంబాబు,నూనె అనిల్, సుధాకర్,శ్రవన్, శివ, సంతోష్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,గంధం రాజు, సురేష్,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిల్లా సుధీర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి,ఫిబ్రవరి 21(జనంసాక్షి):**రాయపర్తి మండల కేంద్రంలోని మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డిని,కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావుని కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో గన్నారం గ్రామపార్టీ అధ్యక్షుడు చిట్టే ఎల్లేష్,మండల పార్టీ నాయకులు జనగాం యాకన్న,సారంగం,రాయపర్తి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ఉబ్బని అశోక్,అబ్బరిబోయినా నర్సయ్య,రాజిడి దయాకర్ రెడ్డి,జనగాం బిక్షపతి,కాముటం వీరాస్వామి,మునిగల కొమురయ్య,అల్లాడి రాజు, అబ్బరబోయిన సోమరాజు,అయితే ప్రవీణ్,అల్లాడి కరుణాకర్,అల్లాడి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**బచ్చన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు లక్ష్మీనర్సమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు తెలుగులో వివిధ కవుల వేశధారణలు, నాటికలు, నృత్య ప్రదర్శనలు, పాటలు, పద్యాలతో అలరించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మాతృభాష అవసరం ఎంతైనా ఉందని ఇతర ఎన్ని భాషలు నేర్చుకున్న మనం మాతృ భాష మరువకూడదు అనీ, భాష గొప్ప తనాన్ని విద్యార్థులకు తెలియచేసినందుకు తెలుగు ఉపాధ్యాయురాలిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా పట్టభద్రులను కలుస్తున్న ట్రస్మా నాయకులు

◆ టీవీ స్వగ్రామంలో వైఎస్ఆర్‌ను గెలిపించాలని ప్రచారం



**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** ఎమ్మెల్సీ పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును గెలిపించాలని భీమదేవరపల్లి మండల ట్రస్మా నాయకులు పల్లె పల్లెనా పట్టభద్రులను కలుస్తూ, శేఖర్ రావు గెలుపు కొరకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు మాట్లాడుతూ,మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వంగర,రత్నగిరి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల మండల కన్వీనర్ బేర యాదగిరి, చెప్యాల గోపాల్ రెడ్డి, కొండబత్తిని రాజేశం, మల్లేశం,అచ్చ అశోక్,పెగడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయండి



**బోథ్ ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయుల అభ్యర్థి కొమురయ్య గెలుపుకు కృషి చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు,ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై శాసన మండలిలో మాట్లాడాలంటే కేవలం బిజెపి అభ్యర్థులతోనే సాధ్యమని అన్నారు. ప్రతి పట్టభద్రుని దగ్గరికి వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపి అభ్యర్థికి వేయడానికి కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్ మాజీ ఎంపీటీసీలు మహిపాల్,పేకాన్న,జుగాదిరావు, వెంకటేష్, శ్రీకాంత్ ,రంజిత్ ,హరీష్, రోహిత్, అశోక్, సురేందర్,శ్రీకాంత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ తోటల పెంపకంపై శ్రద్ధ వహించాలి

◆ డిఆర్‌డిఓ దత్తారం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) :**నర్సరీ తోటల పెంపకంపై అధికారులు, సిబ్బంది శ్రద్ధ వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారం అన్నారు. శుక్రవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని వంజరి గ్రామపం చాయతీ పరిధిలోగల ప్రభుత్వ నర్సరీలను సందర్శించారు. వర్షాకాలంలో హరితహారం కోసం, రైతుల కోసం ప్రత్యేకంగా మొక్కలను తయారుచేసి పెంచాలని ఆదేశించారు. ఎండాకాలంలో మొక్కలు నీరు లేకపోతే ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు. డిఆర్డిఓ దత్తారం వెంట మండల ఉపాధి హామీ అధికారి బుచ్చన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్ సోయాబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 21, (జనంసాక్షి) :** స్టేషన్ఘన్పూర్‌ను మున్సిపాలిటీగా చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శుక్రవారం స్టేషన్ ఘన్పూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు హనుమకొండలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా స్టేషన్ ఘన్పూర్, శివునిపెల్లి, చాగల్లు ను కలుపుతూ స్టేషన్ ఘన్పూర్ పట్టణాన్ని మున్సిపాలిటీగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని, మున్సిపాలిటీకి అధిక మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరడం జరిగిందని కాంగ్రెస్ నాయకులుతెలిపారు.అందుకు కడియం శ్రీహరి సాను కూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోనెల ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, చింత ఎల్లయ్య, నక్క పాపయ్య, గట్టు కోటేశ్వర్, ప్రసాద్, నీల నరసింహులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకు ఉంటుంది

◆ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సంతోష్ , దొమ్మటి రవీందర్




**భూపాలపల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి ఎడ్ల సంతోష్, దొమ్మటి రవీందర్ మాట్లాడుతూ . గోదావరిఖని ప్రెస్ క్లబ్లో కొందరు అధికార పార్టీ నాయకులు మీడియాను చులకనగా చేస్తూ,పత్రికల్లో వివక్ష చూపేలా విమర్శలు చేయడం టీఎస్ జేయు పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారువార్తలు రాస్తే నిజంకాదనిపిస్తే ఖండిచాలే తప్పా బెదిరింపులకు గురిచేసేలా మాట్లాడవద్దని వెంటనే చేసిన వాఖ్యాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిజాన్ని నిర్భయంగా రాసే హక్కు ప్రతి పత్రికకు ఉంటుందని,పత్రికలలో చిన్న పెద్ద తేడా ఉండదని అన్నారు.మీడియాపై విమర్శలు చేసే ముందు అన్ని ఆలోచించి మాట్లాడాలని స్వార్థ ప్రయోజనాల కోసం మీడియాను విభజించి మాట్లాడటం సరికాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి,కోశాధికారి శేఖర్ నాని,జిల్లా సంయుక్త కార్యదర్శి, బొచ్చు భూపాల్,ఈసి మెంబెర్ కె.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.